సైబరాబాద్‌లో మరో 'రియల్' మోసం

పెట్టుబడుల పేరుతో రూ.3.16 కోట్లు వసూలు

ఇద్దరు నిందితులు అరెస్ట్

సిటీబ్యూరో, జూన్ 27 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పరిధిలో మరో 'రియల్' మోసం బాధితుల ఫిర్యాదుతో బయటపడింది. వెంచర్లపై పెట్టుబడి పెడితే అతి తక్కువ కాలంలోనే ఎక్కువ ధరలు వస్తాయని, లేదా తామే స్వయంగా రెట్టింపు ధరకు మీ స్థలాలను కొంటామంటూ అమాయక ప్రజల నుంచి దాదాపు రూ.3.16 కోట్ల వరకు వసూలు చేసి బిచాణా ఎత్తేసిన ఇద్దరిని సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులు అరెస్టు చేశారు. ఈఓడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్ కథనం ప్రకారం.. ఏపీలోని రాజమండ్రికి చెందిన కలపాతపు శ్రీలక్ష్మీ ప్రసాద్ జీవనోపాధి కోసం నగరానికి వలసొచ్చి మాదాపూర్‌లో ఉంటున్నాడు. రియల్ ఎస్టేట్ రంగంలో ఏర్పడిన పరిచయాలతో 2017లో 'శుభోదయం ఇన్‌ఫ్రా' పేరుతో మాదాపూర్‌లోని అరుణోదయ కాలనీలో రియల్ ఎస్టేట్ సంస్థను ప్రారంభించాడు. సంస్థ సీఎండీగా లక్ష్మీప్రసాద్, అకౌంటెంట్‌గా విజయవాడకు చెందిన మంగలూరి వెంకటసత్య సుధీర్, డైరెక్టర్లుగా కలపాతపు అనురాధ, రమణారెడ్డి వ్యవహరించారు. ఈ క్రమంలో జనగామ జిల్లా, రఘునాథ్‌పల్లి మండలం, క్విలాషాపూర్ గ్రామంలో ఉన్న పలు ఖాళీ స్థలాలను పరిశీలించారు. అనంతరం ఆ ఖాళీ స్థలాలను చూపించి పెద్ద ఎత్తున డిపాజిట్లు వసూలు చేయాలని నిర్ణయించుకున్న నిందితులు.. 'శుభోదయం కాకతీయ ఇన్‌ఫ్రా'పేరుతో ఆకర్షణీయమైన బ్రౌచర్లు, ఇతర మాధ్యమాల ద్వారా పెద్దఎత్తున ప్రచారం చేశారు. తమ వద్ద ఖాళీ స్థలాలను కొనుగోలు చేస్తే తక్కువ సమయంలోనే రెట్టింపు రాబడి వస్తుందని, మళ్లీ తామే స్వయంగా సదరు స్థలాలను అధిక ధరలకు కొనుగోలు చేస్తామని నమ్మించారు. స్థలాల కోసం మొదటి దశలోనే డబ్బులు చెల్లిస్తే, డిపాజిట్ చేసిన పెట్టుబడిపై 13 నెలల్లో 50 శాతం, 18 నెలల్లో 75 శాతం, 26 నెలల్లో 100 శాతం అప్రిషియేషన్‌ను కూడా చెల్లిస్తామంటూ జనాలను ఆకర్శించారు. ఈ క్రమంలో కల్లూరి ప్రవీణ్‌కుమార్‌రెడ్డితో పాటు మరో 13 మంది దాదాపు రూ.3.16 కోట్ల వరకు శుభోయం ఇన్‌ఫ్రాలో డిపాజిట్ చేశారు. పెద్ద మొత్తంలో డిపాజిట్లు వసూలు చేసిన తరువాత సంస్థ నిర్వాహకులు ఆ స్థలాలను డిపాజిట్ దారులకు రిజిస్ట్రేషన్ చేయించకపోవడమే కాకుండా తీసుకున్న పెట్టుబడులను కూడా తిరిగి ఇవ్వకుండా బిచాణా ఎత్తేశారు. దీంతో మోసపోయినట్లు గ్రహించిన ప్రవీణ్‌తో పాటు మరో 13 మంది బాధితులు సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. గురువారం శుభోదయం ఇన్‌ఫ్రా ఎండీ లక్ష్మీప్రసాద్, అకౌంటెంట్ వెంకటసత్య సుధీర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

లైంగిక వేధింపులు.. 20 ఏండ్ల జైలు

కొండాపూర్, జూన్ 27 : కూతుళ్లపై లైంగిక దాడికి పాల్పడిన పిన తండ్రికి 20 ఏండ్ల జైలు శిక్షను విధిస్తూ రాజేంద్రనగర్ ప్రత్యేక పోక్సో కోర్టు గురువారం తీర్పునిచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. నల్లగండ్ల ఫ్లైఓవర్ సమీపంలో నివసించే నర్సింలు (45) కూలీ. నర్సింలు తన రెండో భార్య, ఇద్దరు కూతుళ్లు, కొడుకుతో కలిసి ఉంటూ, తరచూ భార్యతో గొడవపడేవాడు. దీంతో భార్య ఇంటి నుంచి వెళ్లిపోయింది. నర్సింలు తన పెద్ద కూతురును వెంట తీసుకుని భార్యను వెతకడానికి వెళ్లాడు. రెండు రోజుల తర్వాత తిరిగి రాగా, బాలిక ముఖంపై గాయాలను గమనించిన స్థానికులు.. విషయం తెలుసుకుని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. నర్సింలు తరచూ కూతుళ్లపై లైంగిక దాడికి పాల్పడుతూ, విషయం బయటకు చెబితే బాలుడిని చంపేస్తానంటూ బెదిరించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. విచారణ అనంతరం గురువారం రాజేంద్రనగర్ పోక్సో ప్రత్యేక కోర్టు.. 20 ఏండ్ల జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించినట్లు చందానగర్ పోలీసులు తెలిపారు. బాధిత బాలికలకు రూ.5 లక్షల పరిహారాన్ని, బాలుడికి రూ. 50 వేలను అందజేయాలంటూ కోర్టు తీర్పునిచ్చినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

VEHICLE FOR SALE

★M/s Indusind Bank Ltd. Vehicle for Sale as is where Condition Commercial Vehicle TS29T3966 Ashok Leyland 3718 Bulker. Ph: 9347587666. NT-327747

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

★ఒమేగా హోంకేర్: వంట/ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665. NT-327737

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 7 జులై-అమరనాథ్ + నవదేవి, 20 సెప్టెంబర్-చార్‌ధామ్, 5 అక్టోబర్ మరియు 6 నవంబర్-కాశీయాత్ర, 10 డిసెంబర్-రామేశ్వరం @ 9908844377. NT-339527

PLOT FOR SALE

★బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. NT-320396

★101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

PLOT FOR SALE

★FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara Collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961. NT-333873

★గజం: 2,500/-కే విజయవాడ హైవే నార్కట్‌పల్లి దగ్గర 4 లైన్స్ రోడ్డు ప్రక్కన ఫామ్ ల్యాండ్ వెంచర్‌లో స్విమ్మింగ్‌పూల్, ఫామ్ హౌస్, ఎర్రచందనం & పండ్ల మొక్కలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. సంప్ర: 9666695886. NT-326005

FLAT FOR SALE

★కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-333892

WANTED

★ప్రముఖ స్వచ్ఛంద సంస్థలో పని చేయడానికి ITI ఫిట్టర్ / ఎలక్ట్రీషియన్ / డిగ్రీ సిబ్బంది కావలెను. వికారాబాద్ / శంకరపల్లి ప్రాంత నివాసులకు ప్రాధాన్యత. రెజ్యూమ్‌తో హాజరవ్వండి. ఇంటర్వ్యూ తేది: 30-06-2024 ఆదివారం ఉ॥ 10 గం. నుండి. స్థలం: శ్రీ నవజ్యోతి విద్యాలయం, రామయ్యగూడ రోడ్, వికారాబాద్. NT-339526

★అర్జెంట్‌గా సెక్యూరిటీ గార్డ్స్, వార్డ్ బాయ్స్, ఆయాస్ కావలెను. M/F, D/N స్పాట్ జాయినింగ్, ఎల్.బి.నగర్, హస్తినాపురం, బి.ఎన్.రెడ్డి నగర్, వనస్థలిపురం ఏరియాలలో. 8106220510, 8367511960. NT-326008

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339520

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. ME / MM / SMM / AGM మీరు పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉత్తమ అవకాశం మేము Ph: 9000333325ని సపోర్ట్ చేస్తాము. NT-339516

CHANGE OF NAME

★I, S MALANI, W/o. M Venugopal, R/o. (V) Maruthavalli Palayam, (T) Anaicut, (D) Vellore, Tamilnadu-632 104, have Changed My Name from S MALANI to V MALINI, vide affidavit Dt: 27-6-2024, before Sec-bad Court. NT-325856

★I, CINDAM BALARAJ, S/o. Cindam Sudarshan, R/o. H.No. 16-11-741/D/114, Shalivahana Nagar, Moosarambagh, Malakpet, Hyderabad-36, Telangana. I am Changing My Son's Name from CINDAM DRONAV SAI to CINDAM DEEMANTH for all Records Purpose. NT-97756

★I, AERRA SAIVANI, D/o. Aerra Indoor, R/o. Siddipet has Changed My Name from ARRA SAIVANI to AERRA SAIVANI for all future purposes. NT-12913

CHANGE OF NAME

★I, MUNUGALA RAGHAVENDAR RAO, S/o. Munugala Narayana Rao, R/o. Plot No. 175, Sahebnagar Reservoir, Sagar Complex, Vanasthalipuram, LB Nagar, RR Dist., TS-500 070. I have Changed My Name from MUNAGALA RAGHAVENDAR RAO to MUNUGALA RAGHAVENDAR RAO for all the purpose. NT-325925

★I, K.DILIP, S/o. K. Shanthi Raj, R/o. H.No. 4-7-39/B-12, St.No. 3A, Bapuji Nagar, HMT Nagar, Nacharam, Uppal Mandal, Medchal Dist-500 076, have state that My Name in My Father Discharge took his DANIYAL. But My all Documents My Name is DILIP. So, I declare that both Names are one & the same and belongs to me. NT-339528

LOST

★I, JALAGAM SUNIL AJUBA, W/o. Jalagam Sunil Carey, R/o. 1-7-146/11, SRT Colony, Azamabad, Industrial Housing Colony, Hyderabad-20, TS. Lost My Partition Deed vide Document No. 3249/2014, SRO Chikkadapally, while travelling. If found, please Cont: 9346698933. NT-327671

★I, IFTIKAR ALI AHMED, S/o. Julhash Ali, R/o. H.No. Flat No. B-1607, Bollineni Bion Apts., Kondapur, Serilingampally Mandal, R.R. Dist-500 084, Lost My Passport No. G8098137, while house shifting from Raghvendra Colony Kondapur to Botanical Garden on 3rd Jun, 2024, around 02.00 p.m. If anyone found, please Cont: 8090170208. NT-327749

★I, VIJAY KUMAR.D, S/o. Late D.Rama Narasimha Rao, R/o. Flat No. 402, Indra Residency, Lane-2, Ashok Nagar, Hyderabad, TS-500 020, have Lost My Shriram Finance Ltd. Share Certificates bearing Folio No. 84979, Certificate No. 613431& No. of Shares-360 and Distinctive No. From 162696924 to 162697283, while shifting the house. If found by anyone, pls. Call: 9246528480. NT-328264

★I, NADIKUDI NIKHIL, S/o. Nadikudi Balraj, R/o. Plot No.136 & 137, Indiramma Colony, Hydershakote (V), Bandlaguda Jagir, Gandipet (M), R.R. Dist-9, has Lost My Original Passport No: Y1771355 while travelling at Bandlaguda Jagir local area. If found, pls. Cont: 9989179069. NT-325855

★I, KATIREDDY SHANKAR REDDY, S/o. Katireddy Koti Reddy, R/o. H.No. 8-2-624/A/B/3/1, Flat No. 301, Road No. 11, Banjarahills, Hyd-34, have Lost the Original Registered Document, SRO Rangareddy No. 8947/05, 8948/05, 8949/05 while I am travelling Gachibowli area. If found, please Call: 9346938003. NT-328264

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీరు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన 'నమస్తే తెలంగాణ' క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్, చిక్కడపల్లి : 9182777202	అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126	దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125	ఉప్పల్, తార్నాక : 9182777806	B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
	L.B.నగర్, వనస్థలిపురం : 9182777209	కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

కొంప ముంచిన దురాశ



సిటీబ్యూరో, జూన్ 27(నమస్తే తెలంగాణ): మా సంస్థలో పెట్టుబడి పెట్టండి.. అతి తక్కువ కాలంలో ఎక్కువ రాబడి వస్తుంది..' అంటూ మాయమాటలు చెప్పి అమాయకుల వద్ద నుంచి దాదాపు రూ.70 కోట్లు వసూలు చేసి బిచాణా ఎత్తేసిన ఒక నకిలీ సంస్థ ఎండీని సైబరాబాద్ ఆర్థిక నేర విభాగం పోలీసులు పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కత్తాలో అరెస్టు చేశారు. నిందితురాలిని గురువారం నగరానికి తరలించి, రిమాండ్ చేశారు. ఈఓడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్ కథనం ప్రకారం.. పశ్చిమ బెంగాల్, కోల్‌కత్తాకు చెందిన మౌసమి బిశ్వాస్, జయంత్ బిశ్వాస్ దంపతులు. ఉపాధి కోసం నగరానికి వచ్చి మాదాపూర్‌లో ఉంటున్నారు. అయితే, తక్కువ సమయంలోనే కోటీశ్వరులు కావాలనుకున్న ఈ దంపతులు.. స్థానికంగా ఒక సంస్థను స్థాపించి, అమాయకుల వద్ద నుంచి పెట్టుబడుల పేరుతో డబ్బులు వసూలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో దంపతులిద్దరూ కలిసి మాదాపూర్‌లో 'మెటలాయిడ్స్ టెక్నాలజీస్ ప్రై.లి.' పేరుతో ఒక సంస్థను స్థాపించారు. తమ సంస్థలో పెట్టుబడి పెడితే అతి తక్కువ సమయంలోనే ఎక్కువ రిటర్న్స్ ఇస్తామని నమ్మబలికారు. దీనికి ఆకర్శితులైన అమాయక ప్రజల వద్ద నుంచి పెట్టుబడుల పేరుతో వసూలు చేయడం ప్రారంభించారు. ప్రారంభంలో కొంత మందికి రిటర్న్స్ చెల్లించి నమ్మకం కలిగించారు. దీంతో పెద్ద మొత్తంలో పెట్టుబడులు రాగానే, దాదాపు రూ.70కోట్ల వరకు వసూలు చేసి, బిచాణా ఎత్తేశారు. రాబడితో పాటు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి చెల్లించకపోవడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితులు ఒక్కొక్కరుగా పోలీసులను ఆశ్రయించడం మొదలు పెట్టారు. ఇందులో భాగంగానే నగరానికి చెందిన టి.శ్రీధర్, ఇతర బాధితులతో కలిసి తమకు జరిగిన మోసంపై నగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న హైదరాబాద్ పోలీసులు.. నేరం జరిగిన ప్రాంతం మాదాపూర్ కావడంతో కేసును సైబరాబాద్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు సైబరాబాద్ ఆర్థిక నేర విభాగం పోలీసులు మరోసారి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు కోల్‌కత్తాలో ఉంటున్నట్లు సమాచారం అందుకున్న ఈఓడబ్ల్యూ బృందం అక్కడకు వెళ్లి సంస్థ డైరెక్టర్‌గా వ్యవహరించిన మౌసమి బిశ్వాస్(49)ను ఈ నెల 22న అదుపులోకి తీసుకున్నారు. గురువారం నిందితురాలిని నగరంలోని ఈఓడబ్ల్యూ ఠాణాకు తీసుకువచ్చి అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఎండీగా వ్యవహరించిన మౌసమి భర్త జయంత్ బిశ్వాస్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి ఆదేశాల మేరకు ఈఓడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో రూ.1.66 కోట్లు దగా

ఒక్క షాద్‌నగర్‌లోనే 52 మంది బాధితులు

నిందితుడిని అరెస్టు చేసిన సైబరాబాద్ పోలీసులు

సిటీబ్యూరో, జూన్ 27 (నమస్తే తెలంగాణ): ఆన్‌లైన్‌లో పెట్టుబడుల పేరుతో అమాయక ప్రజల నుంచి రూ.1.66 కోట్లు వసూలు చేసి, మోసగించిన నిందితుడిని సైబరాబాద్ ఆర్థిక నేర విభాగం పోలీసులు అరెస్టు చేశారు. ఈఓడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్ కథనం ప్రకారం.. కర్ణాటక ప్రాంతానికి చెందిన కుంజత్‌బెయిల్ ముజీబ్ సయ్యద్ 'మ్యాక్స్ క్రిప్టో ట్రేడింగ్' పేరుతో ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నాడు. ఈ క్రమంలో స్థానికంగా ఉన్న తన అనుచరులతో కలిసి ఆన్‌లైన్ ద్వారా తన సంస్థలో పెట్టుబడులు పెడితే, పెట్టుబడి పెట్టిన 150 రోజుల్లోనే పెట్టిన డబ్బుపై మూడు రెట్లు రిటర్న్స్ ఇస్తానని నమ్మించాడు. అమాయక ప్రజల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు వసూళ్లకు పాల్పడ్డాడు. అంతేకాకుండా.. కొత్త వారితో పెట్టుబడి పెట్టించిన వారికి 2 శాతం, ఇద్దరు సభ్యులతో పెట్టుబడి పెట్టిస్తే 5 శాతం చొప్పున కమిషన్ కూడా చెల్లిస్తానంటూ నమ్మబలికాడు. ఈ క్రమంలో షాద్‌నగర్‌కు చెందిన షేక్ అహ్మద్‌తో పాటు అదే ప్రాంతానికి చెందిన మరో 51 మంది బాధితులు, నగరానికి చెందిన మరికొంత మంది బాధితులు దాదాపు రూ.1.66 కోట్లు పెట్టుబడిగా పెట్టారు. మొదట్లో కొంత మేర రిటర్న్స్ చెల్లించిన నిందితుడు.. పెద్ద మొత్తంలో పెట్టుబడులు వచ్చిన వెంటనే తన వెబ్‌సైట్‌ను మూసివేశాడు. దీంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న ఈఓడబ్ల్యూ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, గురువారం రిమాండ్‌కు తరలించారు.

దురాశతో మోసపోకండి..

తక్కువ కాలంలోనే ఎక్కువ రాబడి అంటూ గుర్తు తెలియని వ్యక్తులు చెబుతున్న మాటలు నమ్మవద్దని, కొత్తగా పుట్టుకొచ్చిన సంస్థల్లో పెట్టుబడి పెడితే మొదటికే మోసమని సైబరాబాద్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఆన్‌లైన్ మోసాలతో పాటు ఆర్థిక నేరాలు కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

లులూ హైపర్ మార్కెట్‌లో తనిఖీలు

గడువు ముగిసిన ప్యాకింగ్‌లు గుర్తింపు, చర్యలు

సిటీబ్యూరో, జూన్ 27 (నమస్తే తెలంగాణ): సూపర్ మార్కెట్లకు వెళితే అన్ని వస్తువులు ఒకే చోట దొరుకుతాయని భావిస్తారు.. అయితే, జర జాగ్రత్త. మీరు తీసుకునే ఆహార పదార్థాలు, ఫుడ్ ప్యాకింగ్ ప్యాకెట్లపై గడువు తేదీని చూసి కొనండి.. ఎందుకంటారా.? గడిచిన కొన్ని రోజులుగా ఫుడ్ సేఫ్టీ విభాగం హోటల్స్, సూపర్ మార్కెట్లపై విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నది. ఇందులో భాగంగానే గురువారం కూకట్‌పల్లిలోని లులూ హైపర్ మార్కెట్‌లో కూడా సోదాలు చేపట్టి నిర్వాహకులపై చర్యలు తీసుకున్నది. నువ్వుల గింజలు, టోన్డ్ మిల్క్, బిస్కెట్ ప్యాకెట్లు, రత్నాలు, ఫ్రూట్ జ్యూస్ వంటి వస్తువులు గడువు ముగిసినట్లు అధికారులు గుర్తించి, వాటిని సీజ్ చేశారు. మాంసం నిల్వ చేసిన ప్రదేశంలో ఈగలు ఉన్నట్లు గుర్తించి, నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. వారిపై చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

కల్కి షో రద్దు..

సుల్తాన్‌బజార్, జూన్ 27: కల్కి సినిమా షో పీవీఆర్ ఐనాక్స్‌లో అభిమానులకు చేదు అనుభవం ఎదురైంది. గురువారం 3.50 నిమిషాల అయ్యింది. దీంతో ఆందోళనకు గురైన అభిమానులు.. ప్రత్యేక షో ఏర్పాటు చేయాలని నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ కిరణ్‌కుమార్ రెడ్డి, ఏఎస్ఐలు ప్రేమ్‌దాస్, సతీష్‌కుమార్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకొని నిరసన తెలుపుతున్న వారిని సముదాయించేందుకు ప్రయత్నించారు.

3.50 నిమిషాల షోను రద్దు చేసిన ఐనాక్స్ యాజమాన్యం.. 3.55 నిమిషాలకు రూ.410 టికెట్ ధరతో అదే స్క్రీన్‌పై సినిమాను ఎలా నడిపిస్తారని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఐనాక్స్ సిబ్బందితో పోలీసులు మాట్లాడగా.. తాము మూడు గంటల ముందే సాంకేతిక కారణాల వల్ల షో రద్దు అయ్యిందని సమాచారమిచ్చామని.. అయితే అభిమానులు మాత్రం ఎలాంటి సమాచారం రాలేదని మండిపడ్డారు. టికెట్ డబ్బును వెంటనే రీఫండ్ చేయాలని, లేదంటే ప్రత్యేక షోను ఏర్పాటు చేయాలని అభిమానులు డిమాండ్ చేశారు. చేసేదేమీ లేక ఐనాక్స్ యాజమాన్యం స్పందించింది. రద్దయిన షోకు టికెట్ బుక్ చేసుకున్న వారికి నగదును రీఫండ్ చేయడంతో అభిమానులు శాంతించి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

డాక్టర్ కేఎస్ రావుకు సృజన్ శిఖర్ పురస్కారం



జూబ్లీహిల్స్, జూన్ 27: భారతీయ భాషా సాహిత్యాల అభివృద్ధికి చేస్తున్న కృషికి గానూ కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాస రావుకు సృజన్ శిఖర్ పురస్కారం లభించింది. వారణాసికి చెందిన ప్రముఖ సాహిత్య సంస్థ నాంది సేవా న్యాస్ సమితి ప్రతి యేటా ప్రముఖ సాహితీవేత్తలను ఈ పురస్కారంతో సన్మానిస్తున్నది. ఈ మేరకు వారణాసిలో జరిగిన సుప్రసిద్ధ హిందీ సాహితీవేత్త రాజేంద్రప్రసాద్ పాండే స్మారక సాహిత్య కార్యక్రమంలో పురస్కారం ప్రదానం చేసి, రూ.ఒక లక్ష నగదు బహుమతిని అందజేశారు. జాతీయ స్థాయిలో నిరంతర సాహితీ సేవకు గుర్తింపుగా సృజన్ శిఖర్ పురస్కారం ప్రదానం చేస్తున్నట్లు నాంది సేవా న్యాస్ సమితి సన్మాన పత్రంలో పేర్కొంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు ప్రొఫెసర్ రాధా వల్లభ్ త్రిపాఠి, ప్రొఫెసర్ ప్రభాకర్ సింహ్ పాండే, డాక్టర్ శశికళా పాండే తదితరులు పాల్గొన్నారు.

మోతీలాల్‌ను పరామర్శించిన ఎర్రోళ్ల

బన్సీలాల్‌పేట, జూన్ 27: నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతీలాల్ నాయక్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష సికింద్రాబాద్ గాంధీ దవాఖానలో నాలుగో రోజుకు చేరుకున్నది. గురువారం ఆయనను బీఆర్ఎస్ అధికార ప్రతినిధి, టీఎస్ఎంఎస్ఐడీసీ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పరామర్శించి, సంఘీభావం తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్నా.. నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలోని 35 లక్షల మంది నిరుద్యోగులను సీఎం రేవంత్‌రెడ్డి నమ్మించి, మోసం చేశారన్నారు. నిరుద్యోగులు తమకు ఉద్యోగాలివ్వాలని కోరుతూ మంత్రుల కాళ్లు పట్టుకుంటున్నారని, ఇందుకేనా నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీని గెలిపించింది.. అని ప్రశ్నించారు. నిరుద్యోగులు పెట్టిన భిక్షతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఇది మరచిపోయారని ఎద్దేవా చేశారు. నాలుగు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన మోతీలాల్ నాయక్‌ను పరామర్శించేందుకు ఒక్క మంత్రి కూడా ఎందుకు రాలేదన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ తరపున, పూర్వ విద్యార్థిగా మోతీ లాల్ నాయక్ చేస్తున్న న్యాయ పోరాటానికి మద్దతుగా నిలబడతామన్నారు. బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్, నిరుద్యోగ జేపీసీ నాయకుడు జనార్దన్, బీఆర్ఎస్‌వీ నాయకులు దశరథ్, నాగరాజు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనాల దొంగ అరెస్ట్

అబిడ్స్, జూన్ 27: ద్విచక్ర వాహనాలను దొంగిలించి తప్పించుకుని తిరుగుతున్న పాత నేరస్తుడిని అబిడ్స్ పోలీసులు అరెస్ట్ చేసి, అతడి వద్ద నుంచి ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అబిడ్స్ ఏసీపీ ఎ.చంద్రశేఖర్ కథనం ప్రకారం.. ఈ నెల 20న అబిడ్స్ గ్రాండ్ హోటల్ వద్ద పార్క్ చేసిన ద్విచక్ర వాహనం కనిపించకపోవడంతో బాధితుడు అబిడ్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇన్‌స్పెక్టర్ జి.రాజగోపాల్‌రెడ్డి నేతృత్వంలో డీఐ కె.నరసింహ పర్యవేక్షణలో ఎస్ఐ ఎన్.గౌరేందర్ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. 13 కేసులతో సంబంధం ఉన్న పాత నేరస్తుడు మహ్మద్ సలీం ద్విచక్ర వాహనాన్ని దొంగిలించినట్లు గుర్తించి, అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా.. అబిడ్స్‌లో పోయిన ద్విచక్ర వాహనంతోపాటు మరో నాలుగు ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నారు. మహ్మద్ సలీంను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

చాయ్ పెట్టనందుకు.. కోడల్ని చంపిన అత్త

బండ్లగూడ, జూన్ 27: చాయ్ పెట్టనందుకు ఓ మహిళ తన కోడల్ని చున్నీతో ఉరేసి హత్య చేసింది. ఈ ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఏసీపీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ వెంకట్రామిరెడ్డి కథనం ప్రకారం.. హసన్‌నగర్‌కు చెందిన ఫర్జానా బేగం గురువారం ఉదయం 9 గంటల సమయంలో తన కోడలు అజ్మీర బేగం(28)ను చాయ్ పెట్టమని చెప్పింది. దీంతో కోడలు అజ్మీర బేగం.. చాయ్ పెట్టనని చెప్పింది. అత్త ఫర్జానా బేగం కోపంతో అజ్మీర బేగంను చున్నీతో ఉరేసి హత్య చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

నిరంతరం తాగునీటి సరఫరా పర్యవేక్షణ

జలమండలి అధికారుల ప్రకటన

సిటీబ్యూరో, జూన్ 27 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మహా నగర తాగునీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని జలమండలి అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అటు కృష్ణా, ఇటు గోదావరి నుంచి అత్యవసర పంపింగ్ ద్వారా సరఫరా జరుగుతుందన్నారు. సాగర్, శ్రీశైలం జలాశయాల నుంచి ఇంకా 12.65 టీఎంసీల నీటి వాడుకునే అవకాశముందన్నారు. ఎల్లంపల్లి జలాశయంలో అత్యవసర పంపింగ్ ద్వారా 134.50 మీటర్ల వరకు నీటిని తరలించుకునే వీలుందన్నారు. ఈ నేపథ్యంలో ఆగస్టు నెల వరకు 1.66 టీఎంసీల నీరు సరఫరాకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈలోగా వర్షాలతో ఇన్‌ఫ్లోలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కోదండాపూర్‌లో కూడా సాంకేతిక లోపాలను సరిదిద్ది, కృష్ణా రెండో ఫేజ్ ద్వారా నీటి సరఫరాను పునరుద్ధరించినట్లు చెప్పారు.

కొడుకుతో ఆడుకుంటున్న.. తండ్రిని చితకబాదారు

మెహిదీపట్నం, జూన్ 27: భార్య పరీక్షల కోసం చిన్నారి కొడుకుతో వచ్చిన ఓ వ్యక్తిని బౌన్సర్లు చితకబాదారు. ఈ ఘటన ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అంబర్‌పేట డీడీ కాలనీకి చెందిన రాజేశ్ కుమార్ గురువారం తన భార్య శ్రీలేఖ, కుమారుడు లక్ష్మణ్ మైత్రేయతో కలిసి షేక్‌పేట నారాయణమ్మ కళాశాలకు వచ్చాడు. శ్రీలేఖకు హాస్టల్ వార్డెన్ పరీక్ష ఉండటంతో అక్కడికి వచ్చారు. శ్రీలేఖ పరీక్ష రాసేందుకు కేంద్రంలోకి వెళ్లగా.. రాజేశ్ కుమార్ తన కుమారుడితో పరీక్షా కేంద్రం సమీపంలో ఆడుకుంటున్నాడు. ఇక్కడ ఆడుకోవద్దని, బయటకు వెళ్లాలని సెక్యూరిటీ గార్డులు చెప్పారు. ఈ విషయంపై వాగ్వాదం జరుగగా.. అక్కడున్న కళాశాలకు చెందిన బౌన్సర్లు రాజేశ్ కుమార్‌పై దాడి చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో రంగంలోకి దిగి విచారణ చేపట్టిన పోలీసులు.. రాజేశ్ కుమార్ వద్ద నుంచి ఫిర్యాదు తీసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు చెప్పారు.

మెగా సిటీ వద్దు..

సమావేశంలో మాట్లాడుతున్న సరస్వతి, ప్రొఫెసర్ దేశార్థ, బాబురావు తదితరులు

ఖైరతాబాద్, జూన్ 27 :రంగారెడ్డి జిల్లా పరిధిలోని యాచారం మండల కేంద్రంలో మెగా సిటీ నిర్మాణాన్ని విరమించుకునేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని మహారాష్ట్ర రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ హెచ్.ఎం. దేశార్థ కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శాస్త్రవేత్త డాక్టర్ బాబురావు, పర్యావరణవేత్త సరస్వతీ కవుల, స్వతంత్ర జర్నలిస్టు తంగెళ్ల శివప్రసాద్ రెడ్డితో కలిసి మాట్లాడారు. యాచారం మండల కేంద్రంలోని మేడిపల్లి, నానక్‌నగర్, తాటిపర్తి, కుర్మిద్ద, మరలకుంట తండాల్లో పర్యటించగా, అక్కడ గతంలో ఫార్మాసిటీ నిర్మించేందుకు యత్నించగా, గ్రామస్తులు అడ్డుకున్నారని తెలిపారు. ప్రస్తుతం అదే ప్రాంతంలో మెగా సిటీ నిర్మాణానికి చర్యలు చేపట్టారని, అక్కడి రైతుల భూములను తీసుకునేందుకు యత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇప్పటికే రైతులు అనేక రకాల పంటలు పండిస్తున్నారని, వృక్ష సంపదతో పచ్చగా ఉన్న ఆ ప్రాంతంలో మెగా సిటీ నిర్మించడంతో రైతులు నిర్వాసితులవుతారని, కాలుష్యం పెరిగిపోతుందన్నారు. సహజమైన వనరులు, వాతావరణం దెబ్బతింటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి మెగా సిటీ నిర్మాణాన్ని అడ్డుకోవాలని కోరారు.

దారి దోపిడీ.. ప్రధాన నిందితుడి అరెస్టు

వివరాలను వెల్లడిస్తున్న సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్, చిత్రంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి తదితరులు

సుల్తాన్‌బజార్, జూన్ 27: దారి దోపిడీ కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడిని సుల్తాన్‌బజార్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి ఒక సెల్‌ఫోన్, రూ.2,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. గురువారం సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారితో కలిసి సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్ వివరాలను వెల్లడించారు. గత నెల 19న టీబీ వ్యాధితో బాధపడుతున్న మహ్మద్ ఫిరోజ్.. మందులను కొనుగోలు చేసేందుకు ఇంటి నుంచి బయటకు వచ్చాడు. రాత్రి 7.30 గంటల సమయంలో రంగ్‌మహల్ చౌరస్తాలోని సంగీత ట్రావెల్స్ ప్రాంతానికి చేరుకోగానే ఫిరోజ్‌ను నిజామాబాద్‌కు చెందిన నాగరాజు(34) అతడి స్నేహితులైన మహమ్మద్ షానవాజ్, సిద్ధూ ధనాగర్‌తో కలిసి అడ్డుకొని తలపై కొట్టడంతో కిందపడ్డాడు. ఇదే అదనుగా భావించిన నిందితులు.. ఫిరోజ్ వద్ద ఉన్న రూ.8,500 నగదు, సెల్‌ఫోన్‌ను లాక్కొని పారిపోయారు. బాధితుడు మహమ్మద్ ఫిరోజ్ జరిగిన ఘటనపై సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. వెంటనే రంగంలోకి దిగిన క్రైం సిబ్బంది ఈ దోపిడీలో జార్ఖండ్‌కు చెందిన మహమ్మద్ షానవాజ్(29), రంగ్ మహల్ పుత్లీబౌలికి చెందిన సిద్ధూ ధనాఘర్‌ను అరెస్టు చేసిన విషయం విదితమే. అయితే, ఈ కేసులో ప్రధాన నిందితుడైన నాగరాజు ఘటన జరిగిన నాటి నుంచి పరారీలో ఉన్నాడు. అతడిని గురువారం సుల్తాన్‌బజార్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. నాగరాజు పాతనేరస్తుడని, జైలుకు వెళ్లి వచ్చినా అతడి ప్రవర్తనలో మార్పు రాలేదని ఏసీపీ తెలిపారు.

18 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ

సిటీబ్యూరో, జూన్ 27(నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గురువారం 18 మంది ఇన్‌స్పెక్టర్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు వారికి పోస్టింగులు ఇస్తూ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.